TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 71 గురువారం, ఏప్రిల్ 09, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

### డ్రగ్స్, మద్యం జోలికి వెళ్లకండి

## యువతకు రజనీకాంత్ హెచ్చరిక



**చెన్నై :** డ్రగ్స్, మద్యం జోలికి వెళ్లకండంటూ యువతను హెచ్చరించాడు తమిళ అగ్ర కథానాయకుడు సూపర్ స్టార్ రజనీకాంత్. చెన్నై విమానాశ్రయంలో బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన యువతను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత కాలంలో యువత పెడదోవ పడుతుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన రజనీ, క్రమశిక్షణ లేని జీవితం నరకప్రాయమవుతుందని హెచ్చరించారు. యువత కేవలం సినిమాల్లోని స్టంట్లు, నటుల వేషధారణ చూసి ప్రభావితమై బైక్ రేసింగ్ వంటి ప్రమాదకర పనులకు పాల్పడటం సరికాదని, అది ప్రాణాపాయానికి దారితీస్తుందని హితవు పలికారు. చదువుకోవాల్సిన వయసులో విద్యపై పూర్తి దృష్టి సారించి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ముఖ్యంగా డ్రగ్స్, ఆల్కహాల్ వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే వ్యక్తిగత జీవితమే కాకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల జీవితాలు కూడా చిన్నాభిన్నమైపోతాయని భావోద్వేగంగా మాట్లాడారు. చెడు అలవాట్లు ఉన్న స్నేహితులకు వీలైనంత దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని ప్రాథమిక కర్తవ్యమని గుర్తుచేశారు.

### నాదర్‌గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్‌రావు

# దుష్ప్రచారం చేస్తున్నారు

**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. ముఖ్యంగా నాదర్‌గుల్ భూముల వ్యవహారంపై వస్తున్న ఆరోపణలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించడానికి 'అబద్ధాల రావు', 'డ్రామాల రావు'ల్లా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ (ఖణఖీ) కూటమి ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన, తెలంగాణ సంక్షేమ పథకాలకు అక్కడ కూడా విశేష ఆదరణ లభిస్తోందని పేర్కొన్నారు.నాదర్‌గుల్ గ్రామంలోని సర్వే నంబర్ 613లో ఉన్న 370 ఎకరాల భూమిపై వస్తున్న వివాదానికి మంత్రి తెరదించారు. ఈ భూమికి సంబంధించిన అసలు వ్యవహారం అంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో నిరూపించారు. 2014లోనే మూడు ప్రైవేట్ సంస్థలకు ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేయడమే కాకుండా, 2016లో మ్యుటేషన్ ప్రక్రియను కూడా గత ప్రభుత్వమే పూర్తి చేసిందని ఆయన గుర్తు చేశారు. గూగుల్ మ్యాప్స్ ఆధారాలను చూపిస్తూ, 2021 వరకు ఖాళీగా ఉన్న ఈ స్థలంలో 2022 నాటికి రోడ్లు వేయించి, షెడ్లు నిర్మించింది



కూడా బీఆర్ఎస్ నాయకులేనని ఆయన ఘాటుగా విమర్శించారు.గత ప్రభుత్వం ఈ భూమి విషయంలో కోర్టులో సరైన కౌంటర్ వేయకుండా నిర్లక్ష్యం వహించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025 మార్చి 15న ప్రభుత్వ పక్షాన బలమైన కౌంటర్ దాఖలు చేశామని మంత్రి వెల్లడించారు. తన ప్రభుత్వంపై బురద జల్లడం ద్వారా తమ కుటుంబ ఆస్తుల పెంపుపై జరుగుతున్న చర్చను పక్కదారి పట్టించాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ పదేళ్ల పాలనలో ఆస్తులు ఎలా పెరిగాయో ప్రజలకు తెలిసిపోతుందనే భయంతోనే 'శకుని మామ' వంటి వారు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.ముఖ్యంగా భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి వంటి నీతివంతమైన నాయకులపై బియ్యం స్కామ్ అంటూ నిందలు వేయడం దారుణమని పొంగులేటి అన్నారు. సన్న బియ్యం పథకానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో ఏదైనా కమిటీ వేయడానికి ముఖ్యమంత్రి సిద్ధమని చెప్పినప్పుడు సమాధానం చెప్పలేక పారిపోయిన వారు, ఇప్పుడు బయట డ్రామాలు ఆడుతున్నారని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు.

# తీర్పు వాయిదా

### - కాళేశ్వరం కమిషన్ విచారణపై హైకోర్టు కీలక నిర్ణయం..!

**హైదరాబాద్ :**తెలంగాణ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చెల్లుబాటుపై హైకోర్టులో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై నేడు వెలువడాల్సిన తుది తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. మార్చి 12నే వాదనలు పూర్తి కాగా, జడ్జి తీర్పును రిజర్వ్ చేశారు. అయితే అనుహ్యంగా తీర్పు తేదీని ముందుకు జరపడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.పిటిషనర్ల వాదనలు ఏమిటి?కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం ముందే ఒక నిర్ణయానికి వచ్చి, రాజకీయ కక్షతోనే ఈ కమిషన్ వేసిందని పిటిషనర్లు కోర్టులో వాదించారు. ప్రధానంగా కేసీఆర్ తరపు న్యాయవాది 'కమిషన్ ఆఫ్ ఎంక్వైరీ యాక్ట్' నిబంధనల ఉల్లంఘనను ఎత్తిచూపారు:నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన 8(బీ), 8(జ) నోటీసులు తమకు అందలేదని తెలిపారు. సాక్షులను విచారించే సమయంలో తమకు క్రాస్ ఎగ్జామినేషన్ చేసుకునే అవకాశం కల్పించలేదని ఆరోపించారు. ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండానే అక్రమాలు జరిగాయని ప్రభుత్వం ఒక ముగింపుకు వచ్చి ఈ కమిషన్ నియమించిందని, అందుకే దీనిని కొట్టివేయాలని కోరారు. ప్రభుత్వ కౌంటర్.మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను బలంగా వినిపించింది. వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రజల ధనం



వృథా అయిందని, ప్రజా ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమని పేర్కొంది. ప్రాజెక్టు డిజైన్ల లోపాలు, కుంగిన మెడిగడ్డ పిల్లర్లు వంటి అంశాలపై లోతైన విచారణ అవసరమని, అందుకే సుప్రీంకోర్టు మాజీ జడ్జి నేతృత్వంలో ఈ కమిషన్ వేసినట్లు కోర్టుకు తెలిపింది.ఈ నెల 22న వెలువడే తీర్పుపైనే ఈ కమిషన్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఒకవేళ కోర్టు కమిషన్ విచారణను సమర్థిస్తే, విచారణ వేగవంతం కానుంది. లేని పక్షంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సి ఉంటుంది.

### శుద్ధి చేసిన యురేనియం

## అప్పగించాల్సిందే




**అమెరికా** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి రెండు వారాల గడువు ఇచ్చారు. అలాగే రెండు వారాలపాటు దాడులు నిలిపివేయనున్నట్లు ప్రకటించారు. అటు కాల్పుల విరమణకు అంగీకరించిన ఇరాన్, తమ 10-అంశాల ప్రణాళికను అమెరికా ఆమోదించిందని ప్రకటించింది. ట్రంప్ తాజా నిర్ణయంతో ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భయాలకు తాత్కాలికంగా తెరపడింది. లేకుంటే మళ్లీ ఇరాన్‌పై దాడి చేస్తాం.ఇరాన్‌తో ఇక ముప్పు లేదని అమెరికా రక్షణమంత్రి పీట్ హెగ్‌సెత్ తెలిపారు. అమెరికా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ఆయన చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించారంటూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. అధ్యక్షుడు ట్రంప్ వల్లే ఈ క్షణాలు సాకారమయ్యాయని తెలిపారు.

### నాయకుల కార్ఖానా అవకాశాల గని

## టీడీపీ కోసం బాబు బిగ్ ప్లాన్

**అమరావతి,** నాయకత్వ పెంపే లక్ష్యంగా చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎంపిక చేసిన లక్ష మందికి కార్యకర్తలకు ఏడాది కాలంలో నాయకత్వ లక్షణాలు పెంపొందేలా శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఎన్టీఆర్ హయాంలో ఈ తరహా కార్యక్రమాలు గండిపేట నుండి జరిగేవి. యువతను రాజకీయాల్లోకి తీసుకురావాలని ఎన్టీఆర్ నాడే రూపకల్పన చేసిన కార్యక్రమాన్ని ఆ తర్వాత కూడా ఆనవాయితీగా కొనసాగిస్తూ వస్తోంది టీడీపీ. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇటువంటి కార్యక్రమాలు తగ్గినా.. నేడు ఎన్నడూ లేనంత మెజార్టీతో పార్టీ అధికారంలోకి రావడంతో... మరో పాతికేళ్ల పాటూ పార్టీ బలంగా కొనసాగేలా.. అధినేత చంద్రబాబు తాజా కార్యక్రమానికి పూనుకున్నారు. టెక్నాలజీ వెంట పరుగులు పెట్టే చంద్రబాబు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా.. పార్టీ నాయకత్వంతో కొత్త వరవడి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. అందుకే ఈ ధఫా నిర్వహిస్తున్న నాయకత్వ శిక్షణ శిబిరం ప్రత్యేకం.175 నియోజకవర్గాల నుంచి కార్యకర్తలను ఎంపిక చేసి నాయకత్వంపై శిక్షణ శిబిరం ఏర్పాటు చేయనున్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో క్యాడర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కోసం ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఉన్న మంగళగిరిలో ఓ నూతన భవనాన్ని ఈ ట్రైనింగ్ క్లాసుల కోసం సిద్ధం



చేస్తున్నారు. శిక్షణలో పాల్గొనే కార్యకర్తలకు సకల సౌకర్యాలు అక్కడే సమకూరుస్తారు. లక్ష మంది టిడిపి క్యాడర్‌కు నాయకత్వ లక్షణాలు పెంపొందేలా శిక్షణ ఇవ్వడమే టార్గెట్‌గా పెట్టుకున్నారు. లక్షమందిలో వెనుకబడిన సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇస్తారు. అందులోనూ యువత, మహిళలు ఎక్కువగా ఉండేలా చూస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి నాయకత్వాన్ని రీ జనరేట్ చేయనున్నారు. పార్టీలో వివిధ స్థాయిల్లో పనిచేసే నేతలు.. తమ అనుభవాలు, రాజకీయ పరిస్థితులు, సామాజిక స్థితిగతులను బేస్ చేసుకుని కార్యకర్తలకు శిక్షణ కల్పిస్తారు. రాజకీయ పరిస్థితులు, సామాజిక స్థితిగతుల్ని ఎలా పరిశీలన చేయాలి, తదనుగుణంగా ఎలాంటి ఆలోచనలు పెంపొందించుకోవాలి, ప్రజల సమస్యల్ని ఎలా ఐడెంటిఫై చేయాలి, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారంలో టెక్నాలజీని ఎలా అప్లై చేయాలి వంటి అంశాలను కార్యకర్తలకు నేర్పుతారు.

### అమరావతిలో రూ.2,534 కోట్లతో కేంద్రం

# భారీ నిర్మాణాలు



**న్యూఢిల్లీ/అమరావతి, ఏప్రిల్ 8:** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రూ.2,534 కోట్లతో అమరావతిలో కేంద్రం భారీ నిర్మాణాలను చేపట్టనుంది. అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. అమరావతిలో కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం కోసం రూ.1,299.08 కోట్లు, నివాస సముదాయాల ఏర్పాటు కోసం రూ.1,234.91 కోట్లతో కూడిన పీఐబీ మెమోరాండం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగాలంటే కేబినెట్ సెక్రటేరియట్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఫైల్‌కు క్లియరెన్స్ రావాల్సి ఉంది.అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ వెలువడిన గెజిట్ నోటిఫికేషన్‌ను ఏపీ అధికారులు ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్‌కు సమర్పించారు. వచ్చే కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు అనుమతి లభించే అవకాశం ఉంది. ప్రాజెక్టు తదుపరి అనుమతులకు కీలకమైన కేబినెట్ సెక్రటేరియట్ క్లియరెన్స్ మాత్రమే పెండింగ్ ఉంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన ఫైల్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆమోదం తెలిపారు.అమరావతిలో కేంద్ర నిర్మాణాల కోసం మొత్తం 22.53 ఎకరాల భూమిని కేటాయించారు. సీపీడబ్ల్యూడీ (జూౌణ) కోసం 22.53 ఎకరాల భూమిని ఏపీ ప్రభుత్వం ఆఫర్ చేసింది. ఇందులో 5.53 ఎకరాలు సెక్రటేరియట్ నిర్మాణానికి, 17 ఎకరాలు నివాస సముదాయాల ఏర్పాటుకు కేటాయించా రు. కేబినెట్ సెక్రటేరియట్ నుంచి క్లియరెన్స్ వచ్చిన వెంటనే అమరావతిలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులు మరింత వేగవంతమయ్యే అవకాశం ఉంది.

### తెలంగాణ ప్రజలకు గుడ్ న్యూస్

## కొత్తగా రెండు విమానాశ్రయాలు



**వరంగల్:** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు.రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు.రామ్మోహన్ నాయుడు.

### రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన

# గులాంగిరి చేస్తోంది



**హైదరాబాద్, ఏప్రిల్ 8 :** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చిన సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. (బుధవారం) తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు.కొత్త రాజకీయాలను పరిచయం చేస్తా..రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు.ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు.


# ఇందిరమ్మ ఇల్లు ఒక పేదవాడి కళ.



**మన మహతి న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్.** నియోజకవర్గ.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో మక్తల్.మండలం పంచదేవ్ పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన కాంగ్రెస్ నాయకులు మరియు.అధికారులుమక్తల్ మండలం పంచాదేవ్ పాడు గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు బస్స మొళ్ల జ్యోతి లక్ష్మణ్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి గణేష్ కుమార్ మక్తల్ మండల సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కట్టా సురేష్ కుమార్ గుప్తా , మక్తల్ మండల ఎంపీడీవో రమేష్ హౌసింగ్ ఏఈ వినయ్ గ్రామ సర్పంచ్ వెంకటేష్.గృహప్రవేశం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కల్పనా కృష్ణ సెక్రెటరీ శివకుమార్ మండల కాంగ్రెస్ నాయకులు కల్లూరి గోవర్ధన్ , నాగరాజు యూత్ కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య గౌడ్ , జగదీష్ గారు, వెంకటేష్, నర్సిమ మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయండీ

**మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్**



మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కృష్ణ మండలంలోని ప్రాథమిక పాఠశాల ముడుమాలను మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ సందర్శించారు..

ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు,ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన వివరాలు, సమ్మేటివ్ అసస్మేంట్ సన్నద్ధత తదితర విషయాలు పరిశీలించారు.అనంతరం వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభమయ్యే పూర్వ ప్రాథమిక తరగతుల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచనలు చేశారు.నూతన అడ్మిషన్ల కొరకు ప్రణాళికలు తయారు చేసుకొని అమలు పరచాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్,ఉపాధ్యాయులు భారతి,ఆస్మా నిషాత్,జ్యోతి,వాలంటీర్స్ శిరీష, అఖిల,సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ,ఆయా అంజమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు నర్సమ్మ,సురేఖ,హాఫీజా తదితరులు పాల్గొన్నారు..

# సామాన్యుడిలా మెట్రోలో మంత్రి జూపల్లి ప్రయాణం



**మన మహతి న్యూస్ ప్రతినిధి.హైదరాబాద్, ఏప్రిల్ 8:** పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నగరంలో సామాన్య ప్రయాణికుడిలా మెట్రో రైలులో ప్రయాణించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆర్భాటాలకు భిన్నంగా ఆయన అత్యంత సాదాసీదాగా మెట్రో ఎక్కారు. నగరంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం ఆయన ఎర్రమంజిల్ స్టేషన్ నుంచి మియాపూర్ వరకు మెట్రోలో వెళ్లారు.స్టేషన్ కు చేరుకున్న మంత్రి స్వయంగా టికెట్ తీసుకుని ప్లాట్‌ఫాంపైకి వెళ్లారు. రైలులో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో, మంత్రి సీటు కోసం ప్రయత్నించకుండా తోటి ప్రయాణికులతో కలిసి నిలబడే ప్రయాణించారు. ఈ క్రమంలో తోటి ప్రయాణికులతో ఆయన ముచ్చటించారు. మెట్రో ప్రయాణంలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.మంత్రిని తమ మధ్య చూసిన ప్రయాణికులు తొలుత ఆశ్చర్యపోయినా, ఆయన పలకరింపుతో ఉత్సాహంగా మాట్లాడారు. పలువురు ప్రయాణికులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి చూపగా, మంత్రి ఎంతో ఓపికగా వారితో ఫొటోలు దిగారు. ట్రాఫిక్ చిక్కులు లేకుండా గమ్యస్థానాలకు త్వరగా చేరుకోవడానికి మెట్రో ఎంతగానో దోహదపడుతుందని ఈ సందర్భంగా మంత్రి అభిప్రాయపడ్డారు. ఎటువంటి సెక్యూరిటీ హడావుడి లేకుండా మంత్రి ఇలా సామాన్యుల మధ్య కలిసిపోవడం చూసి తోటి ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు

# ఎండ తీవ్రతలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పని వేళలు మార్చాలి: సీఐటీయూ డిమాండ్






**మన మహతి న్యూస్ కొత్తగూడెం** ఎండల తీవ్రత కారణంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని వేళల్లో మార్పులు చేయాలని, అవసరమైతే ఒక్కపూట మాత్రమే పనులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం సివిల్ ఎస్ ఈ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేసి, అనంతరం అధికారులకు వినతి పత్రం సమర్పించారు.40 డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రతల్లో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అనారోగ్య సమస్యలు, ప్రాణాపాయం కూడా ఉండొచ్చని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గుగులోతు సక్రాం, హాథిరామ్, రామస్వామి, శ్రీను, గోవిందు, ప్రేమ్‌చంద్, వీరన్న, వెంకటేశ్వర్లు, రాణి, ఇరానీ, లక్ష్మి, రాధా, స్వాతి, అనిత, విజయశ్రీ, ఉమ పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీ చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ

**బిఎంఎస్ యూనియన్ నాయకుల ఆవేదన వ్యక్తం**

**కార్మికులపై అధికారుల జులుం**

**కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడితే రిజిస్టర్ ఆఫీస్ నుముట్టడిస్తాం**




**శేర్లింగంపల్లి మన మహతి న్యూస్ ఏప్రిల్ 8**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల ఆవేదన, బుధవారం బిఎంఎస్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్టర్ అడ్మినిస్ట్రేషన్ లతో సంప్రదింపులు చేయగా అడ్మినిస్ట్రేషన్ నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో బిఎస్ఎంఎస్ యూనియన్ నాయకులు, ప్రెసిడెంట్ కె.వి. రాధా కృష్ణ, బిఎస్ఎంఎస్ నాయకులు రామిరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ జె జితేందర్, వైస్ ప్రెసిడెంట్ జె సుమాంజలి, వైస్ ప్రెసిడెంట్ బి అంజయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి శ్రీను, సెక్రెటరీ ఎల్ సుష్మా, ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఎస్ జగన్నాధ రావు, ఏ ప్రశాంత్, బి శేఖర్, ఫైనాన్స్ సెక్రెటరీ ఎం చంద్రశేఖర్ చారి, ఆఫీస్ సెక్రెటరీ జి ప్రవీణ్, సెక్రెటరీ టి శ్రీనివాస్ కమిటీ మెంబెర్ కె అనంతయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 25 సంవత్సరముల నుండి సెంట్రల్ యూనివర్సిటీలో పనిచేస్తున్న మాకు ఎలాంటి సెక్యూరిటీ లేదని, శ్రమకు తగిన వేతనం లేదని, జీతాలు సరైన సమయంలో చెల్లించలేదని, ఎంప్లాయిస్ ను తక్కువ పెట్టుకుని ఉన్న ఉద్యోగులతో ఎక్కువ పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యలో బయోమెట్రిక్ సిస్టం పెట్టి వర్కర్స్ ను వేధించడం మొదలు పెట్టారని యూనియన్ నాయకులు వాపోయారు. కాంట్రాక్టు వర్కర్స్ అని తక్కువ చూడడం సరికాదని అన్నారు. యూనివర్సిటీ ఉద్యోగులు శనివారము వారికి పని దినము కాదు, కానీ కాంట్రాక్ట్ వర్కర్స్ కు ఆ రోజు పని దినము పెట్టి సరిపడ వేతనం ఇవ్వకుండా పలు విధాలుగా వేధించడం సబబు కాదని యూనియన్ నాయకులు హెచ్చరించారు. ఇదే తరహాలో సెంట్రల్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ వారు ప్రవర్తిస్తే బిఎంఎస్ యూనియన్ తరపున ధర్నాలు చేస్తామని, రిజిస్టర్ ఆఫీస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తమకు రావలసిన అంశాలను లేవనెత్తితే వారిపై శోకజ్ నోటీసులు పంపడం ఎంతవరకు సమంజసం అని బిఎంఎస్ రాష్ట్ర యూనియన్ నాయకులు ప్రశ్నించారు. షోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోకుంటే పరిణామాలు ఉద్యమ రూపంలో తీవ్రంగా ఉంటాయని అన్నారు. దాదాపు 850 మంది కాంట్రాక్టు వర్కర్స్ పనిచేస్తున్న నేపథ్యంలో సమయపాలన లేకుండా అడ్మినిస్ట్రేషన్ వాళ్లు బయోమెట్రిక్ కాకుండా రిజిస్టర్ లో కూడా సంతకాలు చేయాలని పలు రకాల రూల్స్ పెట్టి కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ యూనియన్ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్ జితేందర్, తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

మా ప్రధాన డిమాండ్లు:

1. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.
2. బకాయి పడ్డ బోనసులన్నీ వెంటనే చెల్లించాలి.
3. రిటైర్డ్ అయిన కార్మికులకు అందరికీ గ్రాచ్యూటీ వెంటనే చెల్లించాలి.
4. అక్రమ బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలి.
5. శనివారం అడ్మిన్ లో చేసే సంతకాలు రద్దు చేయాలి6. ప్రిన్సిపాల్ ఎంప్లాయర్ డైరెక్ట్ గా కార్మికుల జీతాల్ని వారి అకౌంట్లో నేరుగా చెల్లించాలి.

7) హెల్త్ ఇన్సూరెన్స్

# నకిలీ రిజిస్ట్రేషన్‌తో కోట్ల ఆస్తి మోసం – – కీసర పోలీసుల చేతికి చిక్కిన ముఠా

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర ఏప్రిల్ 08:**

మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్రాలు, తప్పుడు రిజిస్ట్రేషన్లు, కుట్రతో కూడిన భారీ ఆస్తి మోసం కేసు వెలుగులోకి వచ్చింది. వృద్ధురాలికి చెందిన భూమిని కాజేయడానికి అల్లుడు, అతని కుటుంబ సభ్యులు సహా పలువురు కలిసి పన్నిన కుట్రను పోలీసులు ఛేదించి నిందితులను అరెస్ట్ చేశారు.

ఆస్తిపై కన్నేసిన అల్లుడు -- వరుస మోసాలు

బఘ్ అంబర్‌పేట్‌కు చెందిన పెన్షనర్ గౌటి రాజమ్మ (72) 1991లో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 2643/1991 ద్వారా రాంపల్లి గ్రామంలోని దయానంద్ ఆఫీసర్స్ కాలనీలో 200 గజాల ప్లాట్‌ను కొనుగోలు చేసి స్వాధీనంలో ఉంచుకున్నారు. ఆమె కుమార్తె గడ్డం సుగుణ భర్త గడ్డం గోపాల్ (ఏ1)తో 1981లో వివాహం కాగా, 1998లో ఆమె మరణించింది.

అయితే 2020లో గోపాల్ తన కుమారులు గడ్డం వినయ్ (ఏ2), గడ్డం సాయి కిరణ్ (ఏ3)లతో కలిసి రాజమ్మ ఇంటికి వెళ్లి ఆస్తిలో వాటా కోరుతూ గొడవకు దిగినట్లు పోలీసులు తెలిపారు.

నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ -- పెద్ద కుట్ర బట్టబయలు

దర్యాప్తులో గోపాల్‌కు ఆస్తిపై హక్కు లేదని తెలిసినా, అప్పటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లతో కుమ్మక్కై 2015లో "సుక్కమ్మ" అనే నకిలీ వ్యక్తిని యజమానిగా చూపించి తప్పుడు పత్రాలతో సేల్ డీడ్ చేయించుకున్నట్లు తేలింది. రియల్ ఎస్టేట్ బ్రోకర్ల సహకారంతో నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఈ మోసం జరిపినట్లు వెల్లడైంది.

తర్వాత 2016లో ఏ జి పి ఏ ద్వారా మరో వ్యక్తికి బదిలీ చేసి సుమారు రూ. 6 లక్షలు పొందగా, 2017లో సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్‌ల ద్వారా పలుమార్లు బదిలీలు చేశారు. 2020లో మళ్లీ జిపిఏ, సేల్ డీడ్‌ల ద్వారా ఆస్తిని మరో వ్యక్తికి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు.



సీఐడీ నివేదికతో నిజాలు వెలుగు

ఫింగర్ ప్రింట్ బ్యూరో, సీఐడీ హైదరాబాద్ నివేదికల ప్రకారం, రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఉన్న వేలిముద్రలు గౌటి రాజమ్మువిగా కాకుండా ప్రధాన నిందితుడు గోపాల్‌వేనని నిర్ధారించారు. దీంతో కేసులోని మోసం పూర్తిగా బయటపడింది.

నలుగురు అరెస్ట్ -- దర్యాప్తు కొనసాగింపు

ఈ కేసులో భాగంగా 08-04-2026న గడ్డం గోపాల్ (ఏ1), వినయ్ (ఏ2), సాయి కిరణ్ (ఏ3), శ్రీనివాస్ రెడ్డి (ఏ10)లను పోలీసులు అరెస్ట్ చేసి విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. మొత్తం ఏ1 నుంచి ఏ14 వరకు నిందితులు కలిసి కుట్ర పన్ని ఆస్తిని అక్రమంగా బదిలీ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

ఆస్తి కొనుగోలుదారులకు పోలీసుల హెచ్చరికలు

కీసర ఇన్‌స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు:

ఆస్తి కొనుగోలు ముందు రిజిస్ట్రేషన్ పత్రాలు, అసలు యజమాని వివరాలు పూర్తిగా ధృవీకరించాలి

రిజిస్ట్రేషన్ సమయంలో స్వయంగా హాజరై బయోమెట్రిక్ వివరాలు పరిశీలించాలి

తక్కువ ధరలో విక్రయిస్తున్న ఆస్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలిరియల్ ఎస్టేట్ వ్యాపారుల మాటలను అధికారిక రికార్డులతో సరిపోల్చాలిఅనుమానాస్పద లావాదేవీలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలిఇతరుల పేరుతో, నకిలీ వ్యక్తులతో లేదా తప్పుడు పత్రాలతో ఆస్తి రిజిస్ట్రేషన్ చేయించడం శిక్షార్హమైన నేరమని పోలీసులు హెచ్చరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు విలువేది? నాగారంలో ఆగని అక్రమ నిర్మాణాల జోరు!

**- రాంపల్లిలో నిబంధనలకు విరుద్ధంగా భారీ షెడ్డు..**

**చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ నాగారం ఏప్రిల్ 8** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం వల్ల అభాసుపాలవుతోంది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిర్యాదులు అందుకోవాలని ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ రాంపల్లి గ్రామ శివారులో ప్రధాన రహదారి పక్కనే యథేచ్ఛగా సాగుతున్న అక్రమ షెడ్డు నిర్మాణమే ఇందుకు నిదర్శనం.

**ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం**

రాంపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా షెడ్డు నిర్మాణం చేపడుతున్నారని స్థానిక ప్రజలు గతంలోనే ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అయితే, ఈ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ప్రజావాణి ఫిర్యాదులను సైతం లెక్కచేయకుండా అక్రమ నిర్మాణదారులు పనులు యథావిధిగా కొనసాగిస్తుండటంపైస్థానికులుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పేదోడికి ఒక న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా?**

"సామాన్య మధ్యతరగతి ప్రజలు తమ సొంత స్థలంలో చిన్న నిర్మాణం చేపడితేనే నోటీసులతో హల్చల్ చేసే అధికారులు, జరిమానాలు విధిస్తూ కూల్చివేతలు చేపడతారు. మరి ఇంత పెద్ద ఎత్తున ప్రధాన రహదారి పక్కనే అక్రమంగా షెడ్డు నిర్మాణం జరుగుతున్నా అధికారులకు కనబడటం లేదా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు, కొంతమంది అధికారులకు మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందాల వల్లే ఈ పనులు వేగంగా సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.




**ఉన్నతాధికారులు స్పందించాలి:**

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేసినా స్పందించని అధికారుల తీరుపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి సాగుతున్న ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేసి, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు మరోసారి సామూహికంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.



## హోటల్ వేద మల్టీ చైనీస్ రెస్టారెంట్ ను ప్రారంభించిన మీరా చింత ప్రభాకర్ గారు.





**సంగారెడ్డి,ఏప్రిల్ 08,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి పట్టణంలో ఆధునిక సాంకేతిక పరికరాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా రూపొందించిన “హోటల్ వేద మల్టీ చైనీస్ రెస్టారెంట్”ను స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రారంభించారు.ప్రజలను ఆకట్టుకునే విధంగా అద్భుతమైన ఇంటీరియర్ డిజైన్, ఆధునిక లైటింగ్ వ్యవస్థలు, సరికొత్త ఫుడ్ ప్రెజెంటేషన్‌తో ఈ రెస్టారెంట్‌ను నిర్వాహకులు ఏర్పాటు చేశారు . కుటుంబాలతో పాటు యువతకు అనుకూలంగా ఉండేలా విభిన్న రకాల చైనీస్ వంటకాలతో ప్రత్యేక మెను సిద్ధం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలో ఇలాంటి ఆధునిక రెస్టారెంట్లు ప్రారంభం కావడం అభివృద్ధికి సూచిక అని తెలిపారు. నిర్వాహకులను ఎశ్రీఖ శుభాకాంక్షలు తెలిపారు . స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు పట్టణానికి కొత్త గుర్తింపు వస్తుందని అన్నారు.నిర్వాహకులు మీరాను పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారుకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ లు లాడే మల్లేశం ,పొన్న రాజేందర్ రెడ్డి, జలేందర్, మాజీ కౌన్సిలర్ మాజిద్, విష్ణు ,పార్టీ నాయకులు శ్రవణ్ రెడ్డి, చింటూ ,మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మూడుచింతలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్




**మేడ్చల్ - మల్కాజిగిరి ఏప్రిల్ 08, మన మహతి న్యూస్ ప్రతినిధి:**
ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ హెల్త్ డే ) సందర్భంగా బుధవారం (08-04-2026) జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్ సీ ) సందర్శించారు.
ఈ సందర్శనలో భాగంగా ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేసి, రోగులకు అందుతున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యాంశాలు:రికార్డుల తనిఖీ: ఆసుపత్రికి సంబంధించిన హాజరు పట్టికలు, మందుల నిల్వ రిజిస్టర్లు మరియు రోగుల చికిత్స రికార్డులను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు.
బాలింతలతో ముఖాముఖి: ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలింతలతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. వారికి అందుతున్న పౌష్టికాహారం, వైద్య సేవలు మరియు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలపై ఆరా తీశారు. శిశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు.వైద్యులకు సూచనలు: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నేపథ్యంలో, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని వైద్యులకు మరియు సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది మరియు ఇతర రెవెన్యూ పాల్గొన్నారు.

## శభాష్ సర్పంచ్ ప్రేమేందర్ సాబ్.

**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**



లక్ష్మీదేవిపల్లి మండలం హమాలీ కాలనీ గ్రామపంచాయతీలో ఎన్నో సంవత్సరాలుగా పైప్‌లైన్ లీకేజ్ సమస్య కొనసాగుతూ ఉండగా, నీటి ఎద్దడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ విషయాన్ని సర్పంచ్, కార్యదర్శి మరియు పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి లీకేజ్‌ను మరమ్మత్తులు చేయించడం అభినందనీయం.ఈ చర్యతో హమాలీ కాలనీ ప్రజలకు త్రాగునీటి సమస్య నుంచి ఉపశమనం లభించింది. గ్రామ ప్రజలు సర్పంచ్ ప్రేమేందర్ సాబ్‌కు మరియు సంబంధిత అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## పోక్సో, అత్యాచార చట్టాలపై ఎం.ఎన్.ఆర్ ఉన్నత పాఠశాల, ఫసల్వాదిలో అవగాహన కార్యక్రమం.

**సంగారెడ్డి భరోసా బృందం ద్వారా విద్యార్థులకు చట్ట నిబంధనలు, భద్రతపై అవగాహన.**





**సంగారెడ్డి,ఏప్రిల్ 08,మన మహతి న్యూస్ :** జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ గారి ఆదేశానుసారం, ఏప్రిల్-08 బుధవారం సంగారెడ్డి జిల్లా ఫసల్వాది ఎం.ఎన్.ఆర్ ఉన్నత పాఠశాలలో భరోసా కో-ఆర్డినేటర్, సిబ్బంది పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పోక్సో చట్టంలోని ముఖ్య నిబంధనలు, నేరాలకు విధించే శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు. పోక్సో అత్యాచార కేసులలో భరోసా కేంద్రం యొక్క పాత్ర, అందించే సేవలు గురించి అవగాహన కల్పించారు.విద్యార్థులు చిన్నప్పటి నుండి పెద్ద గోల్స్ పెట్టుకొని, గోల్స్ సాధించేలా రోజువారీ ప్లాన్ ఉండాలన్లై సూచించారు. యవ్వన దశలో కలిగే ఆకర్షణలు, సోషల్ మీడియా వల్ల కలిగే దుష్ప్రభావాలు, విద్య యొక్క అవసరం వంటి అంశాలపై కూడా విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మారియా నాతన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కర్ణాటక రాష్ట్ర శాఖ

**బీజాపూర్ లో విశ్వ బంజారా దినోత్సవం**

**బంజారాల ఐక్యతే భవిష్యత్తు శక్తి**
**రాజకీయంగా సామాజికంగా బలపడాలని పిలుపు**








**బీజాపూర్ :** కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ నగరంలో విశ్వ బంజారా దినోత్సవం 8 ఏప్రిల్ 2026 అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ విజయ జాదవ్ అధ్యక్షతన ఈ మహాసభకు దేశం నలుమూలల నుండి ఆధ్యాత్మిక గురువులు, మంత్రులు , రాజకీయ ప్రముఖులు, జాతీయ నాయకులు, బంజారా సమాజ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో శ్రీ సిద్ధలింగ మహా స్వామీజీ, శ్రీ సోమలింగ మహా స్వామీజీ, శ్రీ జగనూరు మహారాజ్, కర్ణాటక మంత్రులు డాక్టర్ ఎం.బి. పాటిల్ , శివానంద ఎస్ పాటిల్ , కర్ణాటక రాష్ట్ర మంత్రివర్యులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ టి.సి. రాథోడ్ , మాజీ మంత్రి బంజారా భీష్మఅమర్ సింగ్ తిలావత్ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. రామా నాయక్ , స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాంతా నాయక్ , విజయపుర డిప్యూటీ మేయర్ శ్రీమతి సుమిత్ర ఆర్. జాదవ్ , జాతీయ జనరల్ సెక్రటరీ రాజ్ పాల్ చవాన్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరుపల భీముడు నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిస్కినాయక్ , గోవా రాష్ట్ర ప్రతినిధి సురేష్ రాజ్‌పుత్ పాల్గొని కార్యక్రమాన్ని మరింత మహోన్నతంగా తీర్చిదిద్దారు.ఈ సభలో ప్రసంగించిన మాజీ మంత్రి శ్రీ అమర్ సింగ్ తిలావత్ బంజారా సమాజం దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రభుత్వాల ఏర్పాటులో బంజారా సమాజం ముఖ్యమైన శక్తిగా నిలిచిందని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్న బంజారా జాతి దేశవ్యాప్తంగా సుమారు 15 కోట్ల జనాభాతో ఉన్నదని వివరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బంజారాలను ఒకే కేటగిరీలో చేర్చి సమాన హక్కులు కల్పించాలనే అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. “ఒకే జాతి -- ఒకే మాట ఒకే రిజర్వేషన్” అనే నినాదంతో ఐక్యంగా ముందుకు సాగాలని, భవిష్యత్తులో కేంద్ర రాజకీయాల్లో కూడా బంజారా శక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోహన్ సింగ్ మాట్లాడుతూ బంజారా జాతి భారతదేశంలో అతిపెద్ద సమూహాలలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, వేషధారణలను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, భవిష్యత్ తరాలకు మన భాష మరియు సంప్రదాయాలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు.
“మన భాషను, సంస్కృతిని కాపాడితేనే మన ఐడెంటిటీ నిలుస్తుంది” అని స్పష్టంగా తెలిపారు.ఈ మహాసభలో ప్రధానంగా బంజారాల ఐక్యతే భవిష్యత్తు శక్తి అనే సందేశం ప్రతిధ్వనించింది. అన్ని రాష్ట్రాలలో ఐకమత్యాన్ని పెంపొందించుకోవాలని, రాజకీయంగా మరియు సామాజికంగా మరింత బలపడాలని, హక్కుల సాధన కోసం సమష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.బీజాపూర్‌లో జరిగిన ఈ విశ్వ బంజారా దినోత్సవ వేడుకలు బంజారా సమాజం ఐక్యతను, శక్తిని, గౌరవాన్ని, భవిష్యత్ దిశను ప్రతిబింబిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బంజారా సమాజానికి ప్రేరణగా నిలిచాయి

## గవర్నమెంట్ పాలిటెక్నిక్ కొత్తగూడెం ఎలక్ట్రికల్ హెచ్ఓడి అంగోత్ తారాసింగ్‌కు డాక్టరేట్

**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
గవర్నమెంట్ పాలిటెక్నిక్ కొత్తగూడెం ఎలక్ట్రికల్ హెచ్ఓడి అయిన గిరిజన బిడ్డ అంగోత్ తారాసింగ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో “సోలార్ ద్వారా రేడియల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో యాక్టివ్ మరియు రియాక్టివ్ పవర్‌ల నియంత్రణ” అనే అంశంపై చేసిన పరిశోధనకు హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది.
ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ శాఖలో బ్యాచిలర్, మాస్టర్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రస్తుతం కొత్తగూడెం పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ శాఖాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం చేస్తూనే చదువుపై మక్కువతో పి హెచ్ డీ లో సీటు సాధించి, గత ఆరు సంవత్సరాలుగా నిరంతర కృషితో డాక్టరేట్ పట్టాకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా సాంకేతిక విద్యాశాఖలోని గిరిజన ఉద్యోగుల సంఘం కొత్తగూడెం పాలిటెక్నిక్ యూనిట్ తరఫున తారాసింగ్‌ను సన్మానించారు.ఈ సందర్భంగా టి జి పి ఏ ఎల్ ఏ సంఘం నాయకులు దారావత్ శ్రీనివాస్ నాయక్, ఎస్ సి, ఎస్ టి ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి భూక్యా కష్ట నాయక్, సంఘం నాయకురాలు గుగులోత్ స్వప్న మాట్లాడుతూ తమ కళాశాలలో శాఖాధిపతిగా పని చేస్తున్న అంగోత్ తారాసింగ్ డాక్టరేట్ సాధించడం గిరిజన జాతికి గర్వకారణమని, ఈ విజయం తోటి ఉద్యోగులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. అత్యున్నత విద్యార్హత కలిగిన శాఖాధిపతి ఉండడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని సంతోషం వ్యక్తం చేశారు.



ఈ సందర్భంగా తారాసింగ్ మాట్లాడుతూ తన పి హెచ్ డీ సాధనలో సహకరించిన సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సాంకేతిక విద్యా మరియు శిక్షణ మండలి సెక్రటరీ పుల్లయ్య, కళాశాల ప్రధానాచార్యులు బండి శ్రీనివాస్, ఇతర శాఖాధిపతులు, గిరిజన జాతి నాయకులు, అధ్యాపకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం తారాసింగ్‌కు అభినందనలు తెలిపింది.....

## భూక్య శ్యామల శ్రీధర్ కుమారుడు అశ్వత్ ధ్రువ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, హేమా నాయక్, రవినాథ్, లచ్చిరాం, సంతోష్




**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 8 మహతి న్యూస్ ప్రతినిధి :-**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల్ నారాయణగిరి తండాలో భూక్య సరస్వతి శివలాల్ కుమారుడు భూక్య శ్యామల శ్రీధర్ ముద్దుల కుమారుడు అశ్వత్ ధ్రువ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ జన్మదిన వేడుకలలో లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, రిటైర్డ్ సి ఐ భూక్య బద్రి లచ్చి రామ్ నాయక్, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ లావుడియా విజయ హిమ నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్, ఐటీడీఏ డిపార్ట్మెంట్ పోరిక వనిత రవినాథ్, బ్యాంక్ ఎంప్లాయి భూక్య రాణి సంతోష్, రాధిక బాలు నాయక్, బుజ్జమ్మ లక్ష్మణ్ నాయక్, రజిత రఘు, మాజీ సర్పంచ్ పోరిక రామ్ కుమార్ బాబు, మహావీర్ సింగ్, మంజీ నాయక్, సక్కుబాయి, విక్రమ్ సింగ్, మరియు బంధుమిత్రులు జన్మదిన వేడుకలు పాల్గొని అశ్విత్ ధ్రువ్ బాబుకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది...



# కాకతీయ విశ్వవిద్యాలయంలో సేవలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు స్థలం సేకరణ కోసం

**వైస్ కౌన్సిలర్ ఆచార్యప్రతాప్ రెడ్డి కి వినతి పత్రం.**
**మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ ప్రొఫెసర్ సురేష్ లాల్**





**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 8 మహతి న్యూస్ ప్రతినిధి:-** కాకతీయ విశ్వవిద్యాలయంలో బంజారా ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అనువైన ప్రదేశాన్ని పరిశీలించి కాకతీయ యూనివర్సిటీ గౌరవ వైస్ కౌన్సిలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి కి వినతి పత్రాన్ని ఇస్తూ కాకతీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు మరియు విద్యార్థి నాయకులు కలవడం జరిగింది. కాకతీయ విశ్వవిద్యాలయం లోపల గతంలో అనేకమంది సంఘసంస్కర్తల విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని అదేవిధంగా బంజారాల ఆరాధ్య దైవంగా, సంఘసంస్కర్తగా భావించబడే మహోన్నతమైన ఆలోచన కలిగిన గొప్ప దైవభక్తి గల సేవా తత్పరుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలోచనను వారి ఆశయాలను సమాజానికి నిత్యం గుర్తించేందుకై మరి ముఖ్యంగా బంజారా విద్యార్థి సమాజానికి కచ్చితంగా ఉపయోగపడే సేవాలాల్ ఆలోచన విధానం, సేవా విధానం అత్యంత పవిత్రమైన మానసిక పరివర్తన విద్యార్థి లోకానికి నిత్యం గుర్తించేందుకై కాకతీయ విశ్వవిద్యాలయంలోపల సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించాల్సిన అవసరం ఉన్నదని భావించి గతంలో బంజారా విద్యార్థి నాయకులు మరియు ఆచార్యుల విన్నపాన్ని దృష్టిలో ఉంచుకొని కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి హామీ మేరకు ఈరోజు స్థలాన్ని పరిశీలించి విగ్రహ ఏర్పాటుకు తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా వైస్ ఛాన్సలర్ ని గౌరవ మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ , కొరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆచార్యులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం ,ప్రొఫెసర్ సురేష్ లాల్ , ఓ.ఎస్.డి ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి , డా. ఇస్తారి,డా.రమేష్, డా. దీపజ్యోతి , డా. రాజు, ఈసీ మెంబర్ డా. చిర్ర రాజు గౌడ్ ,డిఆర్ శ్రీధర్ విద్యార్థి నాయకులు డా. రాజునాయక్, డా. వెంకట్, డా. వెంకటేశ్వర్లు, వెంకట్, సుమన్, అశోక్ నాయక్, వీరన్న నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు....

# మతం మానవత్వం



ఆ స్టేషన్లో రైలు ఆగినప్పుడు సమయం రాత్రి పది గంటలు కావస్తోంది. అప్పటికే రైలు గంట ఆలస్యమైంది. డిసెంబర్ నెల కావటంతో బాగా చలేస్తోంది. నేను ధరించిన స్వెట్టర్ చలిని పూర్తిగా అడ్డుకోలేక పోతోంది. నా భార్య భారతి చలికి తట్టుకోలేక స్వెట్టర్ పైన ఒక శాలువ కప్పుకొంది. మాకిద్దరికీ ఆకలేస్తోంది. భారతికి రైలు భోజనమంటే ఇష్టంలేదు. అందుకే రైలు దిగాక స్టేషన్‌కి దగ్గర్లో ఉన్న హోటల్‌కెళ్లి భోజనం చేద్దామని చెప్పింది. దానికి నేను ఒప్పుకొన్నాను. కానీ, రైలు ఇంత ఆలస్యంగా గమ్యం చేరుకుంటుందని మేం ఊహించనేలేదు.మేం రైలు దిగినప్పుడు ఆ స్టేషన్ మొత్తం నిర్మానుష్యంగా ఉంది. అంగళ్లు కూడా మూసి ఉన్నాయి. పైగా ప్లాట్‌ఫామ్ పైన కొన్ని వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. అది చూసి మాకు ఆశ్చర్యం కలిగింది.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మరియు ప్రజా ఆరోగ్య సంచాలకుల ఆదేశాల మేరకు, 2026 ఏప్రిల్ 6 నుండి 11 వరకు "హెల్త్ వీక్" ను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో నిర్వహిస్తున్నారు.





**మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా మన మహతి న్యూస్ ఏప్రిల్ 8 ప్రతినిధి:-**
ఈ సందర్భంగా బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్‌లో ఆశా ఫెసిలిటేటర్లు, ఏఎన్ఎంలు మరియు ఆశా వర్కర్లకు "సేఫ్ మదర్‌హుడ్" పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల ఆంటినేటల్ చెకప్‌లు (ఏ ఎన్ సీ ), మాతృ మరణాల రేటు (ఎమ్ ఎమ్ ఖతీ), సిజేరియన్ ప్రసవాలు (సీ -సెక్షన్స్ ), గర్భధారణ సమయంలో జాగ్రత్తలు, పోషణ మరియు పీసీ డపి ఎన్ డి టీ చట్టంపై పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు మరియు అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ అధ్యక్షత వహించి, 2026 ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీతలను అభినందించారు. ఆయన తన ప్రసంగంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణలో వైద్య శాఖ పాత్ర ఎంతో కీలకమని, గ్రామీణ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందించడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సత్యవతి, డా. లావణ్య రెడ్డి, డా. శ్రీదేవి, డా. గీతా ప్రసాద్, డా. పవన్ కుమార్ రెడ్డి, డా. కౌశిక్ తదితరులు పాల్గొన్నారు...

# భూక్య శ్యామల శ్రీధర్ కుమారుడు అశ్వత్ ద్రవ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, హేమా నాయక్, రవినాథ్, లచ్చిరాం, సంతోష్





**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 8 న్యూస్**
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల్ నారాయణగిరి తండాలో భూక్య సరస్వతి శివలాల్ కుమారుడు భూక్య శ్యామల శ్రీధర్ ముద్దుల కుమారుడు అశ్వత్ ధ్రువ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ జన్మదిన వేడుకలలో లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, రిటైర్డ్ సి ఐ భూక్య బద్రి లచ్చి రామ్ నాయక్, రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆర్ ఐ లావుడియా విజయ హిమ నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్, ఐటీడీఏ డిపార్ట్మెంట్ పోరిక వనిత రవినాథ్, బ్యాంక్ ఎంప్లాయి భూక్య రాణి సంతోష్, రాధిక బాలు నాయక్, బుజ్జమ్మ లక్ష్మణ్ నాయక్, రజిత రఘు, మాజీ సర్పంచ్ పోరిక రామ్ కుమార్ బాబు, మహావీర్ సింగ్, మంజీ నాయక్, సక్కుబాయి, విక్రమ్ సింగ్, మరియు బంధుమిత్రులు జన్మదిన వేడుకలు పాల్గొనిఅశ్విత్ ధ్రువ్ బాబుకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

# ఐటీ భవనాలకు పోటీగా 'చెత్త కొండలు' – కంపుకొడుతున్న హైటెక్ సిటీ



**హైదరాబాద్:** అంతర్జాతీయ ఐటీ దిగ్గజాలకు నిలయంగా ప్రపంచ పటంలో హైదరాబాద్‌కు గుర్తింపు తెచ్చింది హైటెక్? సిటీ. ఇక్కడ ఎత్తైన బిల్డింగ్‌లే ఉంటాయని అందరూ అనుకుంటారు. ఆ మాట నిజమైనప్పటికీ ప్రస్తుతం అదే ప్రాంతంలో ఐటీ భవనాలకు పోటీగా 'చెత్త కొండలు' వెలుస్తున్నాయి. ఈ విధంగా కొన్ని ఏళ్ల తరబడి సాగుతుండటంతో గుట్టలుగా పేరుకుపోయాయి. ఇప్పుడివి అధికారులకు సవాలుగా, స్థానికులకు శాపంగా మారాయి.అక్రమార్కుల ఆగడాలు : ఐటీ సంస్థల మధ్య ఈ స్థాయిలో చెత్త పేరుకుపోవటంతో అటువైపుగా వెళ్లే పర్యాటకులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు, అక్రమార్కులు రాత్రికి రాత్రే వ్యర్థాలను అక్కడ కుమ్మరిస్తున్నారు. మాదాపూర్? ప్రాంతంలో ఖాళీ పరిసరాలు దొరికాయంటే చాలు అక్రమ డంపింగ్?కు పాల్పడుతున్నారు. ఆ ప్రాంతంలో ఎప్పుడూ నిర్మాణాలు జరుగుతుండటం వల్ల నిర్మాణ రంగ వ్యర్థాలతో పాటు ప్లాస్టిక్? వస్తువులు సైతం అధికమొత్తంలో పోగవుతున్నాయి. ఇవి చిన్న కొండలను తలపిస్తున్నాయి.సమస్యలు ఎదుర్కొంటున్న స్థానికులు : మొదట్లో చిన్న కుప్పలుగా ఉన్న చెత్త రాను రాను గుట్టలుగా తయారైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటివల్ల పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయని వాపోతున్నారు. ఈ విషయంపై గత కొన్నేళ్లుగా జీహెచ్?ఎమ్?సీ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు ఫలితం లేకుండా పోయిందంటున్నారు. "తొలగిస్తాం" అనే హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్ప, క్షేత్రస్థాయిలో చర్యలు శూన్యమని స్థానికులు వాపోతున్నారు. మొదట్లోనే ఫిర్యాదు చేసినప్పుడు చర్యలు తీసుకుంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. ఇప్పుడు ఆ చెత్తను తొలగించడం అధికారుల వల్ల కూడా కావడం లేదన్నారు."ఐదు సంవత్సరాల క్రితం ఇక్కడ కంపెనీని ప్రారంభించాను. గత 2,3 సంవత్సరాలుగా ఇక్కడ చెత్త సమస్య ఎదురౌతోంది. మా బిల్డింగ్? అడ్రస్? గార్బేజ్? డంప్? చేసే బిల్డింగ్?గా మారిపోయింది. 5 సంవత్సరాల నుంచి ఈ రోడ్డును సొంత డబ్బులతో మొత్తం నేనే క్లీన్? చేస్తున్నాను. ఎందుకంటే ఇక్కడ నా బిల్డింగ్? ఉంది. ఇక్కడ జరిగే నిర్మాణాల నుంచి పెద్ద పెద్ద రాళ్లను తెచ్చి దీంట్లోనే వేస్తుంటారు. మూడు, నాలుగు సార్లు పోలీస్ కంప్లైంట్ ఇచ్చాను. జీహెచ్ఎంసీకి వెళ్లి కూడా కంప్లైంట్? చేశాను" – రవి, స్థానికుడుపర్యావరణవేత్తల హెచ్చరికలు : కొన్నేళ్లుగా భారీగా వ్యర్థాలు పేరుకుపోవటంతో ఇప్పుడు వాటిని తరలించటానికి భారీ యంత్రాలు, ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని అధికారులు కూడా తలఆఫీస్ ఉంది. ఒకప్పుడు బిల్డింగ్?లు చూసుకుంటూ చాలా బాగుండేది. ఎందుకంటే ఈ ఐటీ కంపెనీస్? మధ్యలో నాకు ఓ కంపెనీ ఉందని. మా ఆఫీస్? పక్కన చిన్న ప్లేస్? ఉండే దాంటోలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తొలగించాలని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు. ఒకవేళ తొలగించకపోతే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినే ప్రమాదం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు."ఇక్కడ దగ్గర్లోనే నా ఆఫీస్ ఉంది. ఒకప్పుడు బిల్డింగ్?లు చూసుకుంటూ చాలా బాగుండేది. ఎందుకంటే ఈ ఐటీ కంపెనీస్? మధ్యలో నాకు ఓ కంపెనీ ఉందని. మా ఆఫీస్? పక్కన చిన్న ప్లేస్? ఉండే దాంట్లో చిన్న చిన్నగా చెత్త వేస్తూ ఇప్పుడు పెద్ద కొండను తయారుచేశారు. హైదరాబాద్? ఐటీ అంటే హైటెక్?సిటీనే గుర్తుకు వస్తుంది. కానీ ఇది ఇలాగే కొనసాగితే అది ఉండదు ఇంకా. ఐటీ హబ్?గా పేరొందిన హైదరాబాద్?కు బయటి దేశాల నుంచి వస్తుంటారు. వాళ్లంతా ఇవి చూస్తే నవ్వుకుంటారు. దీనిపై ప్రభుత్వం, జీహెచ్?ఎంసీ వెంటనే చర్యలు చేపట్టాలి

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కర్ణాటక రాష్ట్ర శాఖ బిజాపూర్ లో విశ్వ బంజారా దినోత్సవం

**బంజారాల ఐక్యతే భవిష్యత్తు శక్తి – రాజకీయంగా సామాజికంగా బలపడాలని పిలుపు**





కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ నగరంలో విశ్వ బంజారా దినోత్సవం 8 ఏప్రిల్ 2026 అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు శ్రీ విజయ జాదవ్ గారి అధ్యక్షతన ఈ మహాసభకు దేశం నలుమూలల నుండి ఆధ్యాత్మిక గురువులు, మంత్రులు , రాజకీయ ప్రముఖులు, జాతీయ నాయకులు, బంజారా సమాజ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో శ్రీ సిద్ధలింగ మహా స్వామీజీ, శ్రీ సోమలింగ మహా స్వామీజీ, శ్రీ జగనూరు మహారాజ్, కర్ణాటక మంత్రులు డాక్టర్ ఎం.బి. పాటిల్ గారు, శివానంద ఎస్ పాటిల్ గారు, కర్ణాటక రాష్ట్ర మంత్రివర్యులు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ టి.సి. రాథోడ్ , మాజీ మంత్రి బంజారా భీష్మఅమర్ సింగ్ తిలావత్ , తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. రామా నాయక్ , స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాంతా నాయక్ , విజయపుర డిప్యూటీ మేయర్ శ్రీమతి సుమిత్ర ఆర్. జాదవ్ , జాతీయ జనరల్ సెక్రటరీ రాజ్ పాల్ చవాన్ , తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జరుపల భీముడు నాయక్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బస్కినాయక్ , గోవా రాష్ట్ర ప్రతినిధి సురేష్ రాజ్‌పుత్ పాల్గొని కార్యక్రమాన్ని మరింత మహోన్నతంగా తీర్చిదిద్దారు.ఈ సభలో ప్రసంగించిన మాజీ మంత్రి శ్రీ అమర్ సింగ్ తిలావత్ బంజారా సమాజం దేశ రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రభుత్వాల ఏర్పాటులో బంజారా సమాజం ముఖ్యమైన శక్తిగా నిలిచిందని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్న బంజారా జాతి దేశవ్యాప్తంగా సుమారు 15 కోట్ల జనాభాతో ఉన్నదని వివరించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బంజారాలను ఒకే కేటగిరీలో చేర్చి సమాన హక్కులు కల్పించాలనే అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. "ఒకే జాతి -- ఒకే మాట ఒకే రిజర్వేషన్" అనే నినాదంతో ఐక్యంగా ముందుకు సాగాలని, భవిష్యత్తులో కేంద్ర రాజకీయాల్లో కూడా బంజారా శక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోహన్ సింగ్ మాట్లాడుతూ బంజారా జాతి భారతదేశంలో అతిపెద్ద సమూహాలలో ఒకటిగా నిలిచిందని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, వేషధారణలను కాపాడుకోవడం అత్యంత ముఖ్యమని, భవిష్యత్ తరాలకు మన భాష మరియు సంప్రదాయాలను అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. "మన భాషను, సంస్కృతిని కాపాడితేనే మన ఐడెంటిటీ నిలుస్తుంది" అని స్పష్టంగా తెలిపారు.ఈ మహాసభలో ప్రధానంగా బంజారాల ఐక్యతే భవిష్యత్తు శక్తి అనే సందేశం ప్రతిధ్వనించింది. అన్ని రాష్ట్రాలలో ఐకమత్యాన్ని పెంపొందించుకోవాలని, రాజకీయంగా మరియు సామాజికంగా మరింత బలపడాలని, హక్కుల సాధన కోసం సమష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.బీజాపూర్‌లో జరిగిన ఈ విశ్వ బంజారా దినోత్సవ వేడుకలు బంజారా సమాజం ఐక్యతను, శక్తి ని, గౌరవాన్ని, భవిష్యత్ దిశను ప్రతిబింబిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న బంజారా సమాజానికి ప్రేరణగా నిలిచాయి.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com